ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -55 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 6 జూన్ 2025



## పర్యావరణ పరిరక్షణలో
# ఆదర్శంగా నిలుద్దాం



### అనంతవరంలో మొక్కలు నాటిన చంద్రబాబు... కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కల్యాణ్

- అమరావతిలో వెయ్యి మంది విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- ఒకే రోజు రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు, ఈ ఏడాది ఐదు కోట్లు నాటాలని లక్ష్యం
- రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే ప్రభుత్వ ధ్యేయమన్న సీఎం
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి
- గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే పచ్చదనం తగ్గిందంటూ చంద్రబాబు విమర్శ

**అమరావతి జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేడు (జూన్ 5) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమరావతిలోని అనంతవరం ఏడీసీఎల్ పార్క్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. వెయ్యి మంది విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతిలో నేడు చేపట్టిన ఈ కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. మిగతాది 2లో...

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!



- ట్రంప్ సంచలన నిర్ణయం..
- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ నిషేధాజ్ఞలు
- జాతీయ భద్రతే ప్రధాన కారణమన్న వైట్‌హౌస్
- ప్రస్తుత విద్యార్థుల వీసాల రద్దుకు కూడా ఆదేశాలు
- ఇంకా అధికారికంగా స్పందించని హార్వర్డ్
- ట్రంప్ చర్యపై విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర ఆందోళన
- అమెరికా విద్యా విధానంలో భారీ మార్పుగా విశ్లేషణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. మిగతాది 2లో...

# నేటి నుంచి ఏపీలో డీఎస్సీ
### అమల్లో నిమిషం రూలు..



2లో

# ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్...

- గుంటూరులో ఈ నెల 27 నుండి 29 వరకు ఏఐ హ్యాకథాన్
- 27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం

**అమరావతి జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-** పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులుప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు సాంకేతికతతో పోలీసింగ్‌లో నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 27 నుండి 29 వరకు గుంటూరులో ఏఐ హ్యాకథాన్ నిర్వహించనుంది. మిగతాది 2లో...







2లో

# చెట్లే మనిషి ఆనవాళ్లు

- వచ్చే ఏడాదికి అయిదు కోట్ల మొక్కలు నాటి పెంచడమే లక్ష్యం
- నల్లమల కోసం పని చేస్తున్న శ్రీ అంకారావు జీవితం స్ఫూర్తిదాయకం
- అడవుల పెంపకమే కాదు... కార్చిచ్చుల నివారణకు సదస్సులు
- పర్యావరణంపై అవగాహన కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

# రెండు డీఏలకు ఓకే
### : రాష్ట్ర మంత్రివర్గంలో పలు కీలక నిర్ణయాలు

- ఒకటి ఇప్పుడే చెల్లింపు..రెండోది ఆరు నెలల్లో
- బకాయిలు ప్రతీనెలా చెల్లింపులు
- ఉద్యోగుల కోసం హెల్త్ కేర్ ట్రస్టు ఏర్పాటు
- సన్నధాన్యం పండించే రైతులకు
- ప్రోత్సాహకాలు..బోనస్ కొనసాగింపు
- నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు
- ఐదున్నర గంటలపాటు సుదీర్ఘ భేటీ



**హైదరాబాద్జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో ఒక డీఏను వెంటనే చెల్లించాలని, రెండో డీఏను మరో ఆరు నెలల్లో చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ విరమణ చేసిన వారిని తిరిగి నియమించుకోవద్దంటూ ఆయా సంఘాలు కోరిన నేపథ్యంలో, దానికి ప్రభుత్వం అంగీకరించింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి వారి పూర్వ స్థానాల్లోకి తీసుకొచ్చేందుకు సర్కారు ఓకే అన్నది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. ఐదున్నర గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంబంధిత వివరాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. విలేకర్ల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో రఫేల్
# విడిభాగాల తయారీ

- రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..
- రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాల తయారీపై ఒప్పందం
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్ మధ్య డీల్
- హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల ఉత్పత్తి
- 2028 ఆర్థిక సంవత్సరం నాటికి తయారీ ప్రారంభం లక్ష్యం
- ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విడిభాగాల తయారీ ఇదే మొదటిసారి

2లో

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ
### ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి



2లో

# ఆదర్శంగా నిలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)
ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని, ఈ సంవత్సరం మొత్తంగా ఐదు కోట్ల మొక్కలు నాటాలనేది ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. "ఈరోజు మీరు చేసిన కార్యక్రమం అమరావతిలో ఒక చరిత్ర సృష్టించబోతుంది. మన మిత్రులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు చెప్పినట్టు ఒక కోటి చెట్లను నేడు నాడుతున్నాం. ఈ సంవత్సరం ఐదు కోట్ల మొక్కలు నాటబోతున్నాం" అని వివరించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం (గ్రీన్ కవర్) సాధించడమే అంతిమ లక్ష్యమని, ఇది సాకారమైతే దాని ప్రభావం ఎంతో గొప్పగా ఉంటుందని, ఈ విషయంలో దేశానికే కాకుండా ప్రపంచానికే మనం ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.

1972 నుంచి జూన్ 5వ తేదీన ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేస్తూ, ఈ ఏడాది 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయండి' అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించి, రీసైకిల్ వంటి పద్ధతుల ద్వారా దానిని ఎలా ఉపయోగించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన పెంచడమే దీని ఉద్దేశమని చంద్రబాబు అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 36,742 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతం ఉందని, ఇది రాష్ట్ర మొత్తం విస్తీర్ణంలో 22.96 శాతం అని చంద్రబాబు తెలిపారు. "మన రాష్ట్రానికి ఒక పెద్ద అడ్వాంటేజ్ ఏంటంటే, రాయలసీమలో నల్లమల అడవులు ఉన్నాయి. రాయలసీమలో హార్టికల్చర్ పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతోంది. దీనివల్ల మైదాన ప్రాంతాల్లో కూడా చెట్లు పెరుగుతున్నాయి, పచ్చదనం వృద్ధి చెందింది" అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం గ్రీన్ కవర్ 30.05 శాతంగా ఉందని, దీనిని 50 శాతానికి తీసుకెళ్లడమే అందరి లక్ష్యమని పునరుద్ఘాటించారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లు నాటడంపై అవగాహన లేకుండా వ్యవహరించిందని, కేవలం ఫోటోల కోసమే మొక్కలు నాటి వదిలేసేవారని విమర్శించారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం కూడా చెట్ల పెంపకంపై శ్రద్ధ చూపలేదని, చెట్ల వల్ల ఉపయోగం తెలియక నరకడానికే ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం పచ్చదనానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



# చెట్లే మనిషి ఆనవాళ్లు

● రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్

అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుతో కలిసి పాల్గొన్న శ్రీ పవన్ కళ్యాణ్'మా చిన్ననాటి కాలంలో మిత్రులకు ఇంటి చిరునామా చెప్పేటపుడు గుర్తులుగా చెట్ల పేర్లు చెప్పేవాళ్లం. మా ఇంటి ముందు ఫలానా చెట్టు ఉంటుందనో, వారి ఇంటి ముందు గోరింటాకు చెట్టు అంటూ ఆనవాళ్లు చెప్పేవాళ్లం. మనిషికి ఆనవాళ్లు చెట్లు, వృక్షాలే. వాటితో మన జీవనం.. జీవితం ముడిపడి ఉంద'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. నా వ్యక్తిగత జీవితంలో ఇప్పటి వరకు పర్యావరణాన్ని పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు చేశానని, ఇక మీదట దాన్ని సమాజం మొత్తానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాడికొండ నియోజకవర్గం, అనంతవరంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితోపాటు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హాజరై మొక్కలను నాటి, అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటడం... వచ్చే ఏడాదికల్లా అయిదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నారు.



శ్రీ అంకారావును అటవీ శాఖ సలహాదారుగా నియమిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఈ వేదిక నుంచి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి శ్రీ పొంగూరు నారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్, తాడికొండ ఎమ్మెల్యే శ్రీ తెనాలి శ్రవణ్ కుమార్, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ శ్రీ కృష్ణయ్య, అమరావతి డవలప్మెంట్ బోర్డు ఛైర్మన్ శ్రీ లక్ష్మీ పార్థసారధి, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరాము, పీసీసీఎఫ్ శ్రీ ఎ.కె.నాయక్, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్...

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమాన్ని 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరులోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో యువతరం తమదైన చొరవ చూపనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సమన్వయంతో నిర్వహించే ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం కల్పించారు. దీంతో యువ ఇంజినీర్లు ఇందుకు సంబంధించి వర్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, కృత్రిమ మేధ ఉపయోగాలు, పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలపై గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు వివరించారు.

# హజ్ లో 1618 మంది రాష్ట్ర యాత్రికులు

**పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తి**

**సమన్వయంతో హజ్ యాత్రికులకు అన్ని ఏర్పాట్లు**

**మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**



అమరావతి జూన్ 5( రిపబ్లిక్ న్యూస్) : రాష్ట్రం నుంచి హజ్ కు వెళ్లిన యాత్రికులందరూ గురువారం పవిత్ర అరాఫత్ మైదానంలో ప్రార్థనలు పూర్తిచేయడం జరిగిందని అమరావతిలో విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన యాత్రికులందరికీ అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లిన మొత్తం 1618 మంది యాత్రికులు, పవిత్ర మక్కా నుండి బయలు దేరి, మీనా క్యాంపుకు,అక్కడి నుండి పవిత్ర అరాఫత్ మైదానానికి సురక్షితంగా చేరుకుని అరాఫత్ ప్రార్థనలు ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. గురువారం రాత్రికి ముజ్దలిఫా లో బస చేసి, శుక్రవారం ఉదయం మీనా చేరుకొని తదుపరి హజ్ కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. హజ్ యాత్రలో మొత్తం కార్యక్రమాలలో హజ్ యాత్రికులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున సౌదీ అరేబియా - ఇండియన్ కౌన్సులేట్ జనరల్ తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయడం జరుగుచున్నదని తెలిపారు. ప్రస్తుత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ప్రభుత్వం నియమించిన రాష్ట్ర హజ్ ఇన్ స్పెక్టర్లు, హాజీల తో అనుసంధానం చేయడం వలన హజ్ యాత్రికులకు సౌలభ్యంగా మారిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# నేటి నుంచి ఏపీలో డీఎస్సీ

## అమల్లో నిమిషం రూలు..

**అమరావతి జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-**
విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

శుక్రవారం మొత్తం 154 సెంటర్లలో పరీక్షలు జరగనున్నాయి. ఆన్‌లైన్ విధానం ద్వారా అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా లోపలికి అనుమతించబోమని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. నిమిషం రూలును దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ముందుగానే ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లటం ఉత్తమం. ఇక, హాల్ టికెట్‌లో తప్పులు ఉంటే అభ్యర్థులు భయపడాల్సిన అవసరం లేదు. పరీక్ష కేంద్రాల వద్దే వాటిని సరి చేసుకునే అవకాశం ఉంది.

హాల్ టికెట్లో ఫొటో లేకపోతే రెండు ఫొటోలను తీసుకెళ్లాలి. ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలను చూపించాలి. ఏపీ మెగా డీఎస్సీలో భాగంగా మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇక, మెగా డీఎస్సీకి 3,35,401 మంది అప్లై చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 మంది అప్లికేషన్లు అందాయి. కొంతమంది తమ అర్హతలకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!

(మొదటి పేజీ తరువాయి)
అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక (%ణఅజవతీంఱఎ, జునబఱఎ, ఖఅం ×అఱశ్రీబంఱశీఅ% - డీఈఐ) కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది.

ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది.

ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

**నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం - సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన**

**రాయ్‌పూర్,జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-**
మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల తయారీ

● రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..

**హైదరాబాద్జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-**



భారత రక్షణ రంగంలో స్వావలంబన దిశగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మరో ముందడుగు పడింది. భారత వైమానిక దళానికి వెన్నెముకగా ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన అత్యంత కీలకమైన భాగాలను ఇకపై హైదరాబాద్‌లో తయారు చేయనున్నారు. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్) మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన విడిభాగాలను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తారు. రఫేల్ విమాన భాగాలను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఏరో స్పేస్ రంగంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతికి, పెరుగుతున్న తయారీ సామర్థ్యానికి ఈ ఒప్పందం ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విడిభాగాల ఉత్పత్తిని ప్రారంభించాలని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం అవసరమైన ఏర్పాట్లను సంస్థ వేగవంతం చేయనుంది. ఈ సందర్భంగా డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ, "భారత్‌లో మా కార్యకలాపాలను మరింత విస్తరించడంలో ఇది ఒక నిర్ణయాత్మక ముందడుగు. భారత రక్షణ రంగానికి మా సేవలను అందించే అవకాశాన్ని మరింతగా పెంచుతున్నందుకు సంతోషిస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది" అని తెలిపారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సీఎండీ సుకరన్ సింగ్ ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత రక్షణ రంగ చరిత్రలో ఇది ఒక మైలురాయి వంటిది. డసో ఏవియేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తయారీ నైపుణ్యాలను, సామర్థ్యాలను మరోసారి ప్రపంచానికి తెలియజేస్తుంది. భారతదేశ వైమానిక, రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన నాయకులు.

**పాములపాడు జూన్ 5 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ వై.మాణిక్యమ్మ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం.మోహన్ గౌడ్, గంటా.రమేష్, మూల.లెనిన్ బాబు, వై.దానమయ్య, బోయ.శ్రీనివాసులు, లక్ష్మణ నాయక్, వై.వెంకట్ రాముడు, గంటమధు సుధాకర్, తదితర నాయకులు, మరియు ఎన్ఆర్ఈజీఎస్ టి.ఏ.కిరణ్ కుమార్, ఇంజనీర్ అసిస్టెంట్ రాజేష్, సిబ్బంది తో కలిసి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అవి మనం వదిలిన కార్బన్డయాక్సైడ్ ను తీసుకొని, మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయన్నారు. చెట్ల వలన మనకు వర్షాలు పడతాయని, అవి చల్లని నీడను,పండ్లను, చిగురును, ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. కనుక ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల దగ్గర, పాఠశాలల దగ్గర, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, తమ పొలాలలో మొక్కలు నాటి, వాటికి నీళ్లు పోసి పరిరక్షించాలన్నారు. కొన్ని రకాల మొక్కలు ఉపాధి హామీ పథకం ద్వారా, మరికొన్ని వ్యవసాయ శాఖ ద్వారా, ఇంకొన్ని హార్టికల్చర్ ద్వారా రైతుల పొలాలకు ప్రభుత్వ అందిస్తుందన్నారు.



## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### ... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** జూన్ 5 వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆదోని డిఎస్పీ కార్యాలయంలోని పోలీసు అతిథి గృహం ముందు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మొక్కను నాటారు.వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదామని , పర్యావరణాన్ని కాపాడుటలో ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని , పర్యావరణాన్ని పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి , ఎస్సైలు పాల్గొన్నారు.

## కోసిగిలో అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభం

**మంత్రాలయం జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం టౌన్ లోని ఈరోజు టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇవాళ ఉదయం నియోజకవర్గ పరిధిలో మంత్రాలయం టౌన్ లో ఇంచార్జ్ గారు అధికారుల సమక్షంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించినట్లయితే భావితరాలకు శ్రేష్ఠమైన వాయువును అందించిన వారమవుతామన్నారు.అనంతరం కోసిగిలో అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం టౌన్, కోసిగి టౌన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



పెద్ద కడుబురు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్దకడబూరు కస్తూరిబా పాఠశాల నందు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా, ఎంపీటీసీ నరవ శశిరేఖ,ఎంపిడివో ప్రభావతి దేవి,డాక్టర్ ఉమామహేశ్వరి మెడికల్ ఆఫీసర్ ,డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు , వెలుగు మరియు ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులు, కస్తూరిబా పాఠశాల సిబ్బంది కలిసి మొక్కలు నాటడం జరిగింది. మండలంలోని 20 గ్రామపంచాయతీలలోనూ ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా 3,400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.



## ప్రజలు కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలి....

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ,ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** ఆదోని మత పెద్దలతో పిస్ కమిటి సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ. జాయింట్ కలెక్టర్ . ప్రజలు కలిసి మెలిసి సోదరభావంతో మెలగాలని, శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లు తెలిపారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయ సమావేశంలో వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ లు సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...కుల మతాలకుతీతంగా పండుగలు జరుపుకుంటూ ఆదోని ప్రజలు సోదర భావంతో మెలిగి స్ఫూర్తిగా నిలవాలన్నారు. సోషల్ మిడియాలో వచ్చే వదంతులను , పుకార్లను ఎవరూ నమ్మకూడదని, షేర్ చేసే ముందు అందరూ ఆలోచించాలన్నారు. ఏ చిన్న సమస్య అయిన పోలీసుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు.ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు మాట్లాడుతూ...పండుగల సంధర్భంగా వదంతులు, పుకార్లను నమ్మకూడదని తెలియజేయాల్సిన భాధ్యత మత పెద్దలదేనన్నారు. ఎవైనా ఆదోనికి సంబంధించిన వదంతుల ఘటనలను సోషల్ మిడియా, వాట్సాప్ గ్రూప్ లలో విడియోలను గాని, వార్తలను గాని ఎవరైనా షేర్ చేసే ముందు, పబ్లిస్ చేసే ముందు మిడియా వారు మా నోటిసుకి తీసుకువచ్చి విచారణ చేసుకొని పబ్లిస్ చేయాలన్నారు. మనోభావాలను గౌరవించుకోవాలన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పీ హేమలత, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తహశీల్దార్ శివరాముడు, ఆదోని పట్టణ సిఐలు పి. నల్లప్ప , కె. శ్రీరామ్, రామలింగమయ్య, రాజశేఖర్ రెడ్డి మత పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.







# వంక వాగులలో అక్రమ ఇసుక రవాణా

## చోద్యం చూస్తున్న అధికారులు.......!

**దేవనకొండ మండలం వేలంకూరు గ్రామ పరిసర ప్రాంతాల్లో వంక వాగుల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న దళారులు ... చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు ..**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 5)** రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు ప్రతిరోజు 50 ట్రాక్టర్ల నుండి 100 ట్రాక్టర్ల వరకు ఇసుక రవాణా జరుగుతుంది. ఒక్కొక్క ట్రాక్టర్ ఇసుక 2000 రూపాయల నుంచి 2500 రూపాయలు అమ్ముతున్న దళారులు ఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న పట్టించుకోవడంలేదని దేవనకొండ గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు వాపోతున్నారు. దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వంకలో ప్రతినిత్యం అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది ఈ ఇసుక రవాణా గ్రామ స్థాయి నాయకుల అండదండలతో నడుస్తుందని ప్రజలు అంటున్నారు వెలంకూరు గ్రామ సర్పంచ్ కనుసనల్లో ఈ అక్రమ రవాణా జరుగుతుందని ప్రజలు అన్నారు

ఇంత పెద్ద స్థాయిలో భారీ ఇసుక రవాణా జరుగుతున్న అటు రెవెన్యూ అధికారులు కానీ మైనింగ్ అధికారులు కానీ కన్నెత్తి చూడడం లేదని ఈ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం పై అధికారులకు చెప్పుదామని ఎవరైనా వెళ్లిన అటువైపు చూసిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అవసరమైతే వారిపై దాడి చేయడానికి కూడా వెనకాడడం లేదని ప్రజలు అంటున్నారుఈ ఇసుక ట్రాక్టర్ల రాకపోకలు జరుగుతుండడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ అక్రమ ఇసుక రవాణా రాత్రి 12 గంటల తర్వాత కూడా జరుగుతుందని ఈ ట్రాక్టర్ల ధ్వని కాలుష్యం వలన రాత్రి సమయంలో చిన్న పిల్లలకు వృద్ధులకు గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఎంతో ఇబ్బందికరంగా మారిందని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారుఈ ట్రాక్టర్ల రాకపోకల వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారుఇంత పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అన్న సమాచారం మేరకు వివరణ ఇవ్వవలసిందిగా దేవనకొండ ఎమ్మార్వో ను అడుగగా విస్తుపోయే విధంగా సమాధానం ఇచ్చారు నేను ఇక్కడికి ఎమ్మార్వో గా బదిలీ అయి వచ్చి మూడు నెలలు మాత్రమే అయిందని ఇక్కడ ఎలాంటి అక్రమ ఇసుక రవాణా కార్యకలాపాలు జరుగుతున్నాయో తనకు తెలియదని తన దృష్టికి ఇంతవరకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం కూడా రాలేదని అసలు ఇక్కడ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందా......?అని తిరిగి ప్రశ్నించడం ఎంతో హాస్యాస్పదంగా ఉంది

దేవనకొండ ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి మూడు నెలలు అవుతున్న అక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్న ఎమ్మార్వో ఇది ఎంతవరకు నిజం? ఈ ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న విషయం విఆర్ఓ ను అడిగి తెలుసుకుంటానని విఆర్ఓ ను పిలిపించి వివరణ అడగగా

వేలంకూరు గ్రామ పరిధి విఆర్ఓ ఇచ్చిన వివరణ అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం తెలుసని కానీ అది రాత్రిపూట మాత్రమే జరుగుతుందని ఆ రాత్రిపూట తలారులను పంపించి ఇసుక రవాణా జరగకుండా అడ్డుకుంటున్నామని కానీ ఉదయం పూట అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారన్న విషయం తనకు తెలియదని వీఆర్వో అన్నారు సదరు విఆర్ఓ కు తెలిసిన సమాచారం ఎమ్మార్వో కు తెలియక పోవడం గమనార్హం ....? మరి ఆ విఆర్ఓ ఎందుకు అక్రమ ఇసుక రవాణా గురించిన సమాచారము ఎమ్మార్వో దృష్టికి తీసుకు వెళ్లలేదు అన్న విషయము ప్రశ్నార్థకంగా మారింది.....

వీఆర్వో ను మరి ఎమ్మార్వో కు మీరు ఈ విషయము తెలియపరిచారా లేదా అని అడగగా వెంటనే ఎమ్మార్వో కల్పించుకొని గతంలో ఒకసారి

ఆర్ ఐ తలారులు ఇసుక రవాణాను అడ్డుకోవడానికి వెళ్ళినప్పుడు వారిపై దాడులు చేశారని చెప్పడం విచిత్రంగా ఉంది తనకు అక్రమ ఇసుక రవాణా జరుగుతుంది అన్న విషయము తెలియదని చెప్పిన ఎమ్మార్వో తిరిగి ఆర్ఐ తలారులపై దాడికి ప్రయత్నించారు అని చెప్పడం గమనార్హం

ఒకే వ్యవహారంపై ఎమ్మార్వో రెండు రకాలుగా మాట్లాడడం ఎంతో హాస్యాస్పదం







ఇకపై ఇలాంటి అక్రమ ఇసుక రవాణా జరుగుతుందన్న విషయం తన పరిధిలోకి వస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటాను అని చెప్పిన మాట దాటవేసిన ఎమ్మార్వో.. ఈ అక్రమ ఇసుక రవాణా వ్యవహారము అధికారులకు ఎంతెంత థాయిలాలు ముట్టుతున్నాయో లోగుట్టు పెరుమాళ్ళకు ఎరుక అన్నట్టుగా ఉంది............

## సచివాలయం సిబ్బంది ప్రజలకు సేవ చేయండి

### -సూచించిన అడివప్ప గౌడ్



**మంత్రాలయం జూన్ 6(రిపబ్లిక్ న్యూస్):-** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో సచివాలయం సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ ఎండిఓ కు గురువారం రోజున తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ సచివాలయం ద్వారా ప్రజలకు సేవ చేయడం సిబ్బంది మరిచిపోయారా అని సృష్టించారు. కూటమి ప్రభుత్వం పెట్టుకున్న ఆశలను సచివాలయం సిబ్బంది నీరుగారుస్తున్నారని ఆవేదన చెందారు. ఇంకా జగన్ భ్రమలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇలాగే అయితే సచివాలయ సిబ్బంది పై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అడివప్ప గౌడ్ హెచ్చరించారు. ఇప్పటికైనా మీ పద్ధతులు మార్చుకోవాలని సూచించారు. ఎండిఓ కూడా ఇలాంటి పొరపాట జరగకుండా చూసుకోవాలని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు తమ్ములు పాల్గొన్నారు.

## అవుకు ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి రిజిస్ట్రేషన్ ప్రారంభం

**అవుకు జూన్ 5 రిపబ్లిక్ న్యూస్**



అవుకు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతితో పాటు ఏడు ఎనిమిది తొమ్మిది ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు అవుకు ఆదర్శ పాఠశాల లో ప్రవేశాలకి దరఖాస్తులు స్వీకరించబడతాయని ప్రిన్సిపాల్ హేమీమా తెలియజేశారు ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించేందుకు ఈ నెల 5 నుంచి 20 వరకు చెల్లించే అవకాశం కల్పించింది. ఆన్లైన్లో 10 నుంచి 20 వరకు దరఖాస్తులు తీసుకోబడును గతంలో ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు పాఠశాల స్థాయిలో పరీక్ష 24న నిర్వహిస్తారు ఎంపికైన విద్యార్థుల జాబితాను 25న విడుదల చేస్తారు 26న ధ్రువపత్రాలను పరిశీలిస్తారని ప్రిన్సిపాల్ హేమీమా తెలిపారు

### ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం వేగవంతంగా ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

**అనంతపురం, జే ఎన్ టి యూ జూన్ 05 ( రిపబ్లిక్ న్యూస్ )**



విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వ తేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, ఇందుకోసం వేగవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు పనులు అనుకున్నంత వేగంగా జరగడం లేదని, అలాకాకుండా 24/7 పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో అడ్మిన్ బిల్డింగ్ లో క్లీనింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ పనులు, అవసరం మేరకు ఫర్నిచర్ ఏర్పాటు, తదితర అన్ని పనులు మొదలుపెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెండు షిఫ్టులలో సిబ్బందిని నియమించి పనులు చేపట్టాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ లోగో ఏర్పాటు బాగా డిజైన్ చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిఈ కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆర్డీటీ

**సంస్థను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ - తక్షణం ఆర్డీటీకి ఎస్‌సీఆర్‌ఏ ను రెన్యూవల్ చేయాలి**

**యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ డిమాండ్ -మాజీ ఎంపీ తలారి రంగయ్య పాదయాత్రకు సంఘీభావం**



**అనంతపురం,కళ్యాణదుర్గం, జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ )**
ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ పేదలపాలిట పెన్నిధనీ, ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ అన్నారు. సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య చేపట్టిన'ఆర్డీటీ పరిరక్షణ పాదయాత్ర గురువారం బ్రహ్మసముద్రం మండలంలో కొనసాగింది. బొమ్మగానిపల్లి తండా వద్ద యువజన విభాగం నాయకులు తలారి రంగయ్యకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతోందని, ఎంతో మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. నిరుపేదలకు విద్య, వైద్యాన్ని అందించి సొంతింటి కలను సాకారం చేసిందని తెలిపారు. ఏడాది కాలంగా ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ అందిస్తున్న సేవలకు అంతరాయం కలుగుతోందన్నారు. తక్షణం ఆర్డీటీ సంస్థకు ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్‌ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆర్డీటీ సంస్థ మత సంస్థ కాదని, మానవత్వంతో సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు. ఇటీవల ఆర్డీటీ సంస్థ ఏటా నిర్వహిస్తున్న ఆర్డీటీ సెట్‌ను నిలిపివేయడంతో ప్రతిభ ఉన్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలిగిందన్నారు. ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కాకపోతే భవిష్యత్‌లో మరిన్ని సేవలు ఆగిపోతాయని, దీని వల్ల అంతిమంగా పేదలకే నష్టం వాటిల్లుతుందన్నారు. ఆర్డీటీ మనుగడ ప్రశ్నార్థకంగా మారితే భవిష్యత్‌లో గ్రామ గ్రామాన ఉద్యమాన్ని ప్రారంభంభిస్థామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు దాదా ఖలందర్, ప్రతాప్, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శులు మైను, వేణుగోపాల్, వాలంటీర్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు షెక్షా, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు అజయ్, వైసీపీ ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ

**- ఆర్ఎంవో హేమలత**







**అనంతపురం, కల్చరల్ జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ )**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ నిర్మలమురళి ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ హేమలత చేతుల మీదుగా బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ సమక్షంలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ, బద్రీనాథ్ దంపతుల కుమార్తె మేఘన బాలాజీ , వారి కుమారుడు శ్రేయస్ , వైష్ణవి పెళ్లిరోజును పురస్కరించుకొని బాలింతలకు పౌష్టిక ఆహారం అందించామన్నారు. బాలింతలకు కావలసిన ఏడు రకాల వస్తువులు,డ్రై ఫ్రూట్స్ స్నాక్స్ అందజేసేమన్నారు. బాలింతలకు తల్లిపాల విలువను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంకును ఏర్పాటు చేశామని వివరించారు. ఒక తల్లిగా తన పాలు ఇంకో బిడ్డకు ప్రాణం పోస్తుంది అంటే ఆ సంతోషం వెలకట్టలేనిదని వివరించారు. మిగులు పాలు ఉన్న తల్లులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని అనంత తల్లిపాల నిధికి తమ వంతు బాధ్యతగా మిగులు పాలు అందించాలని కోరారు. ఇలాంటి విషయాలను ప్రతి తల్లులకు అర్థం అయ్యేలా వివరించాలన్నారు. అంటే తన బిడ్డకు పాలు ఇవ్వగా మిగులు పాలన స్వచ్ఛందంగా దానం చేయడానికి ముందుకు వచ్చి తల్లిపాల నిధికి ఇవ్వాలన్నారు.ఆరోగ్యంగా ఉన్న తల్లుల దగ్గర నుంచి పాలను సేకరించి అన్ని పరీక్షలు నిర్వహించిన తర్వాతనే తిరిగి ఆ పాలను మరో చిన్నారులకు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బారికేడ్లు పాత్ర కీలకం

**కిమ్స్ సవీరా యాజమాన్యం 100 బారికేడ్లు వితరణ -జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్**







**అనంతపురం,క్రైమ్ జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో బారికేడ్లు పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ అభిప్రాయపడ్డారు. అనంతపురం కిమ్స్ సవీరా యాజమాన్యం మానవతా దృక్పథం లో భాగంగా జిల్లా పోలీసుశాఖకు 100 బారికేడ్లు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో వీటిని గురువారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూమానవతా దృక్పథం లో భాగంగా బారికేడ్లను అందజేయడం జరిగిందన్నారు. వీటిని జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల కట్టడికి వినియోగిస్తున్నారు. వి.వి.ఐ.పి బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు, జన సమూహాల నియంత్రణ, ఒన్ వే అమలు ఇలా చాలా సందర్భాలలో బారికేడ్లు ఉపయోగపడుతాయన్నారు. అనంతరం కిమ్స్ సవీరా సి.ఓ.ఓ సిద్ధారెడ్డి ని జిల్లా ఎస్పీ అభినందిస్తూ సన్మానం చేశారు. కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కిమ్స్ సవీరా సి.ఓ.ఓ సిద్ధారెడ్డి, సీనియర్ మేనేజర్ రాఘవేంద్ర ప్రసాద్, డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు వెంకటేష్ నాయక్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, ఆర్ ఐ బాబు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**





**అనంతపురం,,జిల్లాపరిషత్ జూన్ 5 ( రిపబ్లిక్ ) :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో “ప్రపంచ పర్యావరణ దినోత్సవం” కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ చైర్మన్ తో సీఈఓ వెంకటసుబ్బయ్య ఉద్యోగులు కలిసి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు, అనంతరం జిల్లా పరిషత్ అధికారులతో హరిత అనంత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం, అవగాహన ర్యాలీ వంటి కార్యక్రమాల వల్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావచ్చు అన్నారు. పర్యావరణం మన జీవనానికి ఆధారం. భాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రకృతిని కాపాడటమే కాకుండా మన ప్రాణాలను కాపాడుకున్న వాళ్లమవుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి( ఎఫ్ ఏ సి ) వెంకటసుబ్బయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేరుసెనగ విత్తనం నాణ్యతగా ఉంటేనే తీసుకోండి

**వేరుసెనగ సంచులు పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు**

**వేరుసెనగ పంపిణీ, ప్రాసెసింగ్ పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి**

**రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీ**

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐ ఏ ఎస్**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**





**అనంతపురం, అగ్రికల్చర్ జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ )**
ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వేరుసెనగ విత్తనం నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించి తీసుకోవాలని ఎక్కడైనా నాణ్యత లోపిస్తే వెంటనే రైతులు వెనక్కు ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు మండలంలోని పంపనూరు రైతుసేవా కేంద్రంలో రైతులకు విత్తన వేరుశెనగ పంపిణీని ఆమె జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. రైతులకు ఎమ్మెల్యే సునీత, కలెక్టర్ చేతుల మీదుగా విత్తనం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇటీవల చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ విత్తనం గోదాంని పరిశీలించినప్పుడు ఒకే బస్తాలో ఐదారు రకాలు కలిసి ఉందని ఆ వెహికల్ లోడ్ ను వెంటనే వెనక్కు పంపినట్టు తెలిపారు. రైతులు కూడా నాణ్యత చూసుకుని తీసుకోవాలని ఈ విషయంలో ఎక్కడా రాజీపడవద్దని సూచించారు. జిల్లాకు ఇప్పటి వరకు 50 వేల క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని రైతుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విత్తనం త్వరగా తెప్పించాలని కలెక్టర్ ను కోరారు.అనంతరం వేరుసెనగ సాగు చేసే రైతులు మాత్రమే విత్తనం తీసుకోవాలని దానిని బయట మార్కెట్లో విక్రయించాలని చూడవద్దన్నారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు భరిస్తూ సబ్సిడీ పై విత్తనం అందిస్తోందన్నారు.ఇలాంటి సమయంలో దీనిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.మరోవైపు పలు అంశాల పై జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు మండలంలో తోపుదుర్తి రిజర్వాయర్ కోసం 700ఎకరాల భూసేకరణ చేయాలని గతంలో ప్రయత్నం చేశారని కానీ అక్కడ రిజర్వాయర్ నిర్మించలేదన్నారు. ఆ రైతులకు బ్యాంకుల్లో లోన్ల విషయంలో బ్యాంకర్లు పెండింగ్ లో ఉంచారన్నారు. రైతులు సాగులో ఉన్న నేపథ్యంలో రుణాలు రెన్యూవల్, సంబంధిత కొత్త రుణాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు.

**విత్తన పంపిణీ పై నిరంతరం పర్యవేక్షణ, నిఘా ఉండాలి జిల్లా కలెక్టర్**

ప్రస్తుతం వేరుసెనగ విత్తన పంపిణీ జరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గత ఏడాది 40శాతం అధికంగా వర్షం వచ్చినా సకాలంలో రాకపోవడం వలన రైతులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది కూడా 40శాతం అధికంగా వర్షం ఉంటుందని శాస్త్రవేత్తలు సూచించారని అయితే సకాలంలో వర్షాలు వస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత స్వతహాగా రైతు కావడం వలన తనకు ఎప్పుడూ వ్యవసాయ పరంగా చాలా విలువైన సూచనలు, సలహాలు ఇస్తుంటారని ఇవి తనకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. వీటిని ఒక్కోసారి జిల్లా అంతటా అమలు చేస్తుంటామన్నారు. ఇలాంటి విలువైన సలహాలు ఇస్తున్న ఎమ్మెల్యే సునీతకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. వేరుసెనగ పంపిణీపై కూడా ఎమ్మెల్యే ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. జిల్లాలో వేరుసెనగ విత్తన నాణ్యతగా నిఘా, పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో 14చోట్ల ప్రాసెసింగ్ సెంటర్లు ఉన్న నేపథ్యంలో వ్యవసాయశాఖ అధికారులు తరచూ వీటిని పరిశీలించాలన్నారు. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయశాఖ సిబ్బంది విత్తనం పరిశీలించిన తర్వాతనే తీసుకోవాలన్నారు. విత్తన పంపిణీకి వారం పది రోజుల ముందు నుంచి ముమ్మరంగా తనిఖీలు ఉండాలన్నారు. రైతులకు కూడా ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ సూచించారు.

# ఆలయ నిర్మాణానికి భారీ విరాళం

**దాసరి నాగరాజు ఔదార్యం**





**అనంతపురం, కనగానపల్లి జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్)**
కనగానపల్లి మండలం లోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కుమారుడు దాసరి నాగరాజు,తండ్రి దాసరి ఓబులేసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయానికి భారీ విరాళం అందజేశారు. ఈ విరాళం కరెంటు వైరింగ్ ,విద్యుత్ లైట్లు కు లక్ష డెబ్బై వేల రూపయలు భారీ విరాళాన్ని గురువారం ఆలయ కమిటీ మల్లేష్, గోపాల, రామచంద్ర,దాసయ్య సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయంలో కరెంటు వైరింగ్, విద్యుత్ లైట్లకు గాను లక్ష డెబ్బై వేల రూపాయలు భారీ విరాళంఅందజేసిన కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో దాసరి ప్రభాకర్, దాసరి రాంభూపాల్, దాసరి రామకృష్ణ, పవన్, సుధాకర్, అంకన్న, గురు, సుబ్బరాయుడు, వనేశ్, లక్ష్మీనారాయణ. ఎస్.రాంంజినేయులు, తలారి రామమోహన్, ఉప్పరపల్లి చందు, సూర్యశేఖర్, యర్రగుడి శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

**స్వయం ఉపాధితో కుటుంబానికి ఆర్థిక అండ**

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**





**అనంతపురం, కళ్యాణదుర్ జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ ) :** మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా తాము కూడా స్వయం ఉపాధి ద్వారా కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉచిత కుట్టు మిషన్ కూడా అందిస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు. గురువారం మార్కెట్ యార్డులో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బీసీ కార్పొరేషన్ సిబ్బంది, టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు.గతంలో ఇక్కడ 1500 మందికి ఉచిత డీఎస్సీ శిక్షణ,దాదాపు 800 మందికి పైగా మహిళలకు బ్యూటిషియన్, టైలరింగ్ శిక్షణ కూడా ఇచ్చారని ఇచ్చి వారికి అవసరమైన కిట్లు, కుట్టు మిషన్లు అందించామని ఎమ్మెల్యే అమిలినేని తెలిపారు.ఇక్కడ శిక్షణ తీసుకునే మహిళలు చక్కగా నేర్చుకుని మీ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం, జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ )**
వైఎస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మారుతీ నాయుడు, నగర కార్యదర్శి రంగారెడ్డి, వాలంటీర్ విభాగం నగర కార్యదర్శి జగపతిబాబు,జిల్లా మైనార్టీ విభాగం కార్యదర్శి ఖుడెన్ లు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కూటమి



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు.పార్టీ బలోపేతంలో యువజన విభాగం ఎంతో కీలయమని పేర్కొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

## -సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్ )**
పిఠాపురంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం లో భాగంగా స్థానిక కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి యం బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు గురువారం కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసి మొక్కలు నాటారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తదుపరి పర్యావరణం పరిరక్షించాలంటూ ర్యాలీ నిర్వహించారు . స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందాలంటే మనం నివసించే ప్రదేశం అంతా పచ్చని మొక్కలు నాటి పరిరక్షించడం ద్వారా స్వచ్ఛమైన గాలి పొందడం తద్వారా ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, న్యాయవాదులు ఏ కే వై రెడ్డి ,ఎస్ ఎం అలీ, బత్తిన లక్ష్మణ దొర, డి కిరణ్, సత్యవాణి, రమేష్ బాబు , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెట్టెం రఘురామ్ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్ ఎల్ ఏ సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు మాజీ మంత్రివర్యులు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్టీఆర్ జిల్లా శాసనసభ్యులు మరియు తెదేపా నేతలతో కలిసి రఘురాం గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

# నగరి పురపాలక సంఘ కమీషనర్ కే వీ కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**నగరి నియోజక వర్గం 5 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరి పురపాలక సంఘ కమీషనర్ శ్రీ కే వీ కృష్ణారెడ్డి వారి అధ్యక్షతన ఈటిపి ప్లాంటు ప్రాంగణము నందు మొక్కలు నాటు కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమును ఉద్దేశించి డీఎస్పీ శ్రీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ మాట్లాడుతూ చెట్టు మానవ ఉనికిని కాపాడుతుందని, చెట్ల వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, చెట్ల పెంచడం వలన పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు,నగరి పురపాలక సంఘ కమీషనర్ శ్రీ కే వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని ప్లాస్టిక్ వాడకం వలన మానవ ఆరోగ్యానికి చేటు అని, ప్లాస్టిక్ బదులుగా గుడ్డసంచులు వాడాలని,పురపాలక సంఘంలో ఉండే వ్యాపారవేత్తలు ప్లాస్టిక్ వినియోగించడము మరియు అమ్మకమును పూర్తిగా మానాలని కమిషనర్ కోరినారు, సదరు కార్యక్రమంలో ఉద్దేశించి గజల్ వినోద్ గారు తమ పాట ద్వారా పర్యావరణము మరియు చెట్ల పెంపకము వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కలిగించడం జరిగినది. సదరు కార్యక్రమములో గుడ్డసంచుల పంపకము మరియు స్వచ్ఛ ఆంధ్ర–హరిత ప్రతిజ్ఞ చేయడం జరిగినది.ఈ కార్యాక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఈఈ శ్రీ రాజశేఖర్ గారు, సిఐ శ్రీ ఎన్ విక్రమ్ గారు, ఎఈలు శ్రీ నవీన్ గారు, శ్రీ హేమశేఖర్ గారు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె.జి.పురుషోత్తం గారు, మెప్మా సీఎంఎం ప్రసాద్ గారు, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# రైతులకు సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు పంపిణీ...




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
గత ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి సబ్సిడీలు లేకుండా చేసిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు(బుజ్జి) అన్నారు మండల పరిధిలోని కొండూరు రైతు సేవ కేంద్రం వద్ద బుధవారం రైతులకు కూటమి ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై వచ్చిన పచ్చిరొట్టె జీలుగు విత్తనాలు స్థానిక అధికారులతో కలిసి ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండూరు గ్రామంలో రైతులకు పచ్చి రొట్టె జీలుగు విత్తనాలు 10 కేజీల బ్యాగు 1230 రూపాయలు ఉండగా ఒక్కో రైతుకు 5 బ్యాగుల చొప్పున ఒక్కో బ్యాగు 50% సబ్సిడీపై 615 రూపాయలకు అందించడం జరిగిందన్నారు గత ప్రభుత్వంలో రైతులకు ఏ విధమైన సబ్సిడీలు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు గురయ్యారని ఇది మంచి ప్రభుత్వం కాబట్టి రైతు ప్రభుత్వం కాబట్టి రైతులకు సకాలంలో సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయడం జరిగినదని ఈ విషయంపై రైతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలియపరిచారు. ప్రస్తుతం 15 క్వింటాళ్లు విత్తనాలు పంపిణీ చేశామని ఇంకా రైతులకు ఎంత అవసరం ఉంటే అన్ని విత్తనాలు వస్తాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అశ్వని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెరుకూరు మధుసూదన్ రావు,బోడేపూడి శ్రీహరి రావు,బెల్లంకొండ బాబు, బెల్లంకొండ తిరుపతిరావు తదితర రైతులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందించిన జనసేన,బీజేపీ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ నియోజకవర్గ అనాసాగరం గ్రామానికి చెందిన దాసరి జోగామ్మ మనువరాలు సిద్ధంశెట్టి తులసి కుమారి కి ఇటీవల కాలంలో ప్రమాదశాత్తు జరిగినఘటనలో తన రెండు కాళ్లు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదురుకొంటున్న విషయం జనసేన శ్రేణులకు తెలియడంతో సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. వీరికి నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ,సహకారాలు బీజేపీ కో కన్వీనర్ తొర్లకొండ సీతారామయ్య మరియు జనసేన నాయకులు, వీరమహిళలు అందించారు.

# పచ్చని మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ సోదరి శ్రీమతి తంగిరాల సౌమ్య సూచన మేరకు..
ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, కంచల గ్రామంలోని యూపీ స్కూలు ఆవరణలో గ్రామ ప్రజలతో కలసి మొక్కలు నాటిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకివీరాస్వామిన్.ఈ సందర్భంగా వీరాస్వామిన్ మాట్లాడుతూ..ప్రపంచంలోని మొట్టమొదటి పర్యావరణ సదస్సుగా పరిగణించబడే 1972 ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణ సమావేశం 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారనీ. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి, ఆ మొక్కను సంరక్షణ చేసే బాధ్యత తీసుకోవాలని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించి, పర్యావరణాన్ని కాపాడుకుందామని వీరస్వామిన్ పేర్కొన్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, మందడపు వెంకటరావు పి వేణు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వాసు ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ మరియు కంచల, అంబారుపేట, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులుపాల్గొన్నారు.

# కె. డి. సి. సి. కార్యాలయంలో కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టం రఘురామ్.



ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జిల్లా 5 (రిపబ్లిక్ న్యూస్)విజయవాడ లో కె. డి. సి. సి. కార్యాలయంలో కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టం రఘురామ్ నెట్టం రఘురామ్ ను శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్నెట్టం రఘురామ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్.

# ప్లాస్టిక్ రహిత బంగారు పాళ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలి

**: బంగారు పాళ్యం E S I జూనియర్ అసిస్టెంట్ M V రమణ, ప్రపంచ పర్యావర్ణ దినోత్సవం**




బంగారుపాళ్యం మండలం 5 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):
ప్లాస్టిక్ రహిత బంగారు పాళ్యం స్థాపనకు ప్రతి ఒక్కరూ కలసి రావాలని బంగారు పాళ్యం E S I జూనియర్ అసిస్టెంట్ M Vరమణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వినియోగం వలన మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికే బంగారు పాళ్యం లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్, 120 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ నిషేధించామని అన్నారు. కూరగాయలు కొనేందుకు వచ్చే వారందరూ గుడ్డ, జూట్ బ్యాగులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లా కామన్ ప్రవేశ పరీక్ష కు హాజరైన ఎమ్ ఎల్ ఏ సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు విజయవాడ కండ్రిక ఆంధ్రప్రదేశ్ లా కామన్ ప్రవేశ పరీక్ష కేంద్రంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ లా కామన్ ప్రవేశ పరీక్ష కు హాజరైన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

# పెళ్లికుమార్తెను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు.





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం దాచవరం గ్రామం లో గ్రామ మాజీ సర్పంచ్ గద్దె కోటేశ్వరరావు (లేటు) వారి కుమార్తె వివాహ ప్రధాన కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పార్టీ నాయకులతో కలసి పాల్గొని పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# టీటీడీ సీవీఎస్వోగా శ్రీ కే.వీ.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ



**తిరుమల, జూన్ 05( రిపబ్లిక్ న్యూస్):** టీటీడీ ముఖ్య నిఘా మరియు భద్రతాధికారిగా శ్రీ కే.వీ.మురళీకృష్ణ గురువారం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు.ముందుగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీవీఎస్వో రంగనాయకుల మండపంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సీవీఎస్వోకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు సీవీఎస్వో శ్రీ వెంకట శివకుమార్ రెడ్డి, వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హరితాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములుకండి...

**- రాష్ట్రంలో 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం, జిల్లాలో 11 శాతం హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచుదాం**

**- రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, జిల్లాలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటి స్వర్ణాంధ్రను సాకారం చేద్దాం**

**- రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు.
ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం – 2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టును అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటుదాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

**వసంత గ్రీన్ ప్రాజెక్టును అమలుచేస్తున్నా**
**: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**
స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పక్కతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు.

**హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.
కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.





# పిచ్చి బాగా ముదిరింది

## ఇన్స్టాగ్రామ్ లో ఛాలెంజ్ కు కట్టుబడ్డ యువకులు

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఛాలెంజ్ వీడియో -చెప్పుల దండ , షర్ట్ విపిన్న యువకులు



**తాండూరు 5 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
ఐపీల్ క్రికెట్ మ్యాచ్ అంటే సోషల్ మీడియాలో ఫ్యాన్స్పిచ్చి పిచ్చి పవర్తనాలు చేస్తూ చాలాంజ్ కు దిగారు ఇలా ఛాలెంజ్లకు దిగిన వారు తమ చొక్కాలను చెప్పుల దండాలను యువకులు వేసుకొని చాలెంజ్ ను నిలుపుకున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతానికి చెందిన యువకులు. ఐపీల్ ఫైనల్ మ్యాచ్ పంజాబ్ %జం% ఆర్సీబి మ్యాచ్ గెలుపుల పై సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లో చేసిన చాలెంజ్లను నెరవేర్చుకున్నారు. ఓ యువకుడు బట్టలు విప్పగా మరో యువకుడు చొప్పుల దండ వేసుకుని తాండూర్ పట్టణ నడి రోడ్డు పై ప్రయాణం చేశారు.

### వివరాలు లోకి వెళ్తే

ఆర్సీబి గెలుపొంది ఫైనల్ కప్ కొడితే, తాండూరు బస్ స్టాండ్ లో అర గుండు కొట్టుకొని, మెడలో చెప్పుల దండవేసుకొని తిరిగుతానని ఓ వీడియో ని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు. దింతో పలువురు ఇన్స్టాగ్రామ్ యూజర్లు ఛాలెంజ్ యాక్సెప్టెడ్ అంటూ కామెంట్ లు చేశారు. సెమి ఫైనల్ మ్యాచ్ లో కూడా ముంబై ఇండియన్స్ %జం% పంజాబ్ మ్యాచ్ లో పంజాబ్ గెలుపొందితే తాండూరు పట్టణ చౌరస్తాలో తన షర్టు విప్పుకొని తిరుగుతానని ఛాలెంజ్ చేశాడు. ఆ ఛాలెంజ్ ప్రకారం పంజాబ్ టీం గేల్పొందడంతో ఆ యువకుడు తాండూరు పట్టణ చౌరస్తాలో షర్ట్ విప్పుకొని తిరుగుతూ ఓ వీడియోని తీసి సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు..




ఇదే తరహాలో ఫైనల్ మ్యాచ్ పంజాబ్ %జం% ఆర్సిబి మ్యాచ్ లో ఆర్సిబి ఫైనల్ కప్పు కొడితే తాండూర్ బస్టాండ్ లో అర గుండు కొట్టుకొని, మెడలో చెప్పుల దండ వేసుకొని తిరుగుతానని చేసిన చాలెంజ్ చేశాడు . ఇంస్టాగ్రామ్ యూజర్లు కామెంట్ ద్వారా ఆ వీడియోని చూసేందుకు ఆర్సిబి విన్, చాలెంజ్ కి సిద్ధంగా ఉండు అని ఆర్సిబి ఫాన్స్ సవాల్ చేశారు... దీంతో చివరికి ఆ యువకుడు



ఛాలెంజ్ యాక్సెప్టెడ్ అంటూ చేసిన ఆ యువకుడు తాండూరు బస్ స్టాండ్ లో అర గుండు తో మెడలో చెప్పుల దండ వేసుకొని వీడియో ని ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేశాడు.ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియా లో వైరల్ గా మారింది.ఇలా ఇంస్టాగ్రామ్ లో పిచ్చి బాగా ముదిరిందని పలువురు పేర్కొంటున్నారు

## దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ఇంకా రావటం లేదు

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మీ సేవ ద్వారా కొత్త రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్నా నెలలు గడిచినా రేషన్ కార్డు లు అందటం లేదు రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయిలో పెండింగ్లో ఉంది అని ప్రజలు ఇబ్బందులు పడుతున్న రు కానీ అధికారులు దానిపై దృష్టి సారించడం లేరు. రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పథకాలకు దూరంకావటం జరగనుంది రేషన్ కార్డులు లేకపోవడం వల్ల, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుబాటులో లేకపోవడంపై పేద ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ మరియు ఆరోగ్య శ్రీ, రేషన్ ద్వారా పెన్షన్ వంటి ఇతర సంక్షేమ పథకాలను వారు పొందలేకపోతున్నారు. దీనితో పాటు, తహసీల్దార్ మీ సేవ దరఖాస్తులను విచారించి, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించి రేషన్ కార్డుల జారీని వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు ఇంటిలో మొక్కలు నాటాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎంపీ జీ. నగేష్ .





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఈరోజు బజార్హత్నూర్ మండలంలోని తన సొంత గ్రామమైన జాతర్ల లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటలని మొక్కలు నాటడటం వల్ల అధిక వర్షాలు వస్తాయని చుట్టూ ప్రక్కల మంచి వాతావరణం ప్రాణ వాయువు ఉంటుందని అన్నారు మొక్కల వల్ల ఇంటి ఆవరణం ఎంతో అందంగా కనిపిస్తుందని అన్నారు గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూల మొక్కలు నాటారు వారితో బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మాజీ జెడ్పిటిసి తాటిపల్లి రాజుగారు, సహకార సంఘం చైర్మన్ వెంకన్న, అల్కే గణేష్, సూది నందు, అడ్వకేట్ రాములు, సూది వినాయక్ చంద్రకాంత్ వెంకటస్వామి మాజీ సర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాధికారం లక్ష్యంగా అందరం కలిసి,

## రాజకీయ అడుగులు వేస్దాం

### : RPI(B. A) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆధ్యక్షులు "ఉప్పులేటి దేవీ ప్రసాద్" పిలుపు







**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 5 జూన్ (రిపబ్లిక్ న్యూస్ ):**గురువారం విజయవాడ రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ( భీంరావు అంబేద్కర్ ) పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘంటసాల మండలానికి చెందిన వివిధ సంఘాల నాయకులు,మరియు అంబేద్కర్ అభిమానులు రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా ( భీమా రావు అంబెద్కర్ ) రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటు దేవీ ప్రసాద గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఉప్పులేటి దేవి ప్రసాద్ RPI(B. A) ఏపీ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, మైనారిటీ సోదరులు అందరూ ఎకమై రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ అడుగులు వేయడానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాRPI(B. A) తో కలిసి నడవడానికి అందరూ ముంధుకు రావాలి అంటూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి దేవీప్రసాద్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరు RPI(B. A) పార్టీ బలోపేతానికి కృషి చేయదానికి నడుం కట్టాలి అంటూ ఉప్పులేటి దేవీప్రసాద్ కోరారు.

## ఆపద సమయంలో చక్కటి విధుల నిర్వర్తిస్తాయి

### -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్)**
జాగిలాలు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్నీ కాపాడుకుంటూ ఉన్నప్పుడు విధుల నందు ఉత్తమ ప్రదర్శనను అందిస్తాయని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జాగిలాల బృందానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈతకొలను ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాగిలాలు విధులు నిర్వర్తించి సేద తీరడానికి ఈ ఈతకోలను ఉపయోగపడుతుందని తెలిపారు. వేసవికాలంలో ఎండ తీవ్రతను తట్టుకోవడానికి వాటి ఆరోగ్యం దృష్ట ఈతకోలను ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అత్యవసర సమయాలలో నదులలో, వాగులలో తమను తాము కాపాడుకోవడానికి, ఇతరులను రక్షించడానికి జాగిలాలకు ప్రత్యేకంగా ఈత అవసరం ఎంతగానో ఉంటుందని, అలాంటి సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మందస్తు జాగ్రత్తలతో ఈ ఈతకొలను ప్రారంభించి శిక్షణను అందజేయడం



జరిగిందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ఎనిమిది జాగిలాలు ఉండగా అందులో ఐదు పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాలు, రెండు నేరస్తులను పట్టుకునే విధంగా శిక్షణ పొందిన జాగిలాలు, మాదక ద్రవ్యాలను, గంజాయి లాంటి వాటిని కనుగొనడంలో ఉన్న ఒక జాగిలం అందుబాటులో ఉందని తెలిపారు. వీటన్నిటికీ ఈతకులను ఎంతగానో ఉపయోగపడుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీ పోతారం శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ పి రమేష్, సాయుధ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### చిత్తూర్ జిల్లా ఒంటిల్లు దళిత కాలనీ ని అష్ట దిగ్గబంధనం చేస్తూ

# గుడిపాలా ఎం. ఆర్. ఓ. అరాచకం!



**చిత్తూర్ జిల్లా ప్రతినిధి 5 జూన్ ( రిపబ్లిక్ న్యూస్ ):**
చిత్తూర్ జిల్లా గుడిపాలా మండలంలోని ఒంటిల్లు దళిత కాలనీ వాసులు తమ పొలాలుకోసం వాడే ఏకైక మార్గాన్ని మూసివేస్తూ గుడిపాలా మండల ఎం. ఆర్. ఓ. ఆరాజాక నిర్వాహన ప్రదర్శించారు, వివరాలోకి వెళ్ళితే, చిత్తూర్ జిల్లాలోని గుడిపాలా మండలం ఒంటిల్లలు గ్రామ ప్రజలు ( మాల ) తమ స్మశాన వాటిక మరియు పంట పొలాలకోసం వాడే ఏకైక మార్గన్ని మూసివేసే విధముగా, గత ప్రభుత్వం లొ నిర్మాణం మొదలైన బెంగుళూరు - చెన్నై ఎక్సప్రెస్ హైవే ని నిరసిస్తూ, తమ గ్రామ ప్రజలకు ప్రత్యామయమైన మార్గాన్ని సూచించాలంటూ గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు ఎన్నో సార్లు అర్జీ పెట్టుకున్నప్పటికి, స్పందించని ఎంత్రాంగం, ఆఖరికి దళిత ప్రజల పోరాటానికి తలొగ్గి, కలెక్టర్ స్వయంగా వచ్చి సందర్శించి నిర్ణయం తీసుకుంటాను అంటూ మాట ఇచ్చిన పిమ్మట, "ఈ రోజు సాయంత్రం, ఎం. ఆర్. ఓ. సహా కార్యాలయ సిబ్బంది తో బాటు పోలీస్ ల సహాయం తో, ఈ రోజు గ్రామాన్ని తమ పంట పొలాలకి చేరుకోలేని విధముగా అష్టదిగ్గబంధనం చేసే విధముగా హైవే ప్రహరి గోడను నిర్మించడం జరిగింది, ఇప్పటికె దళిత గ్రామంలో చెరువునుండి వచ్చే బ్యాక్ వాటర్స్ ( వెనక్కి వచ్చే నీటి ప్రవాహం )వల్ల ప్రతి సంవత్సరం వరదకి లోణయ్యే గ్రామానికి, మంజూరైన పెద్ద బ్రిడ్జి విషయంలో లంచాలతో కుమ్మకకైన యంత్రాంగాన్ని ప్రశ్నించే ప్రజా సమస్య ఉన్నప్పటికీ ఇప్పుడు, తమ పూర్తి లంచకొండి విధానం తమ ప్రవర్తన వల్ల బయటపడే విధముగా వున్నది





అంటూ గ్రామస్థులు మీడియాతో అన్నారు ఇది పూర్తి రోడ్ కాంట్రాక్టర్స్ తో లంచాలతో కుమ్మక్కైన మండల యంత్రాంగ విధానముగా కనిపిస్తుంది అంటూ గ్రామస్థులు తీలిపారు, జిల్లా కలెక్టర్ తమ గ్రామాన్ని సందర్శించి తమకు తగిన న్యాయం చెయ్యాలని గ్రామస్థులు మీడియా మూహంగా విన్నవించుకొన్నారు!

# కరోనాపై అప్రమత్తంగా ఉండండి

### తొలి కేసు నమోదు - అంతటా అప్రమత్తం

### ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

**అనంతపురం, వైద్యం**
**జూన్ 05 ( రిపబ్లిక్ న్యూస్ ):**
నగరంలో తొలి కరోనా కేసు నమోదు కావడంతో వైద్య, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. తొలి కేసు నమోదైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్ బాలాస్వామితో ఫోన్ లో మాట్లాడారు. కరోనాపై నగరంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదని.. డ్రైన్లు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శానిటరీ సిబ్బంది కాలనీల్లో పర్యటించాలన్నారు. కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. అలాగే డీఎంహెచ్ఓ, సూపరింటెండెంట్ లు కరోనాపై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కరోనా బాధితురాలి కాంటాక్టులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. ముందుగా ప్రజలకు దీనిపై అవగాహన



కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కరోనా వార్డులు, అందులో అన్ని సౌకర్యాలు, మందులు సిద్ధంగా ఉంచాలన్నారు. ఏవైనా అవసరం అయితే వెంటనే ఇండెంట్ పెట్టాలని తాను కూడా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, మంత్రితో మాట్లాడుతానన్నారు. ప్రజలు కరోనా విషయంలో ఆందోళన చెందవద్దని అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

## ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమి చైర్మన్ గా

# సి.రాఘవాచారి పదవి బాధ్యతలు

**ఎన్టీఆర్ జిజయవాడ ప్రతినిధి, జూన్ 5(రిపబ్లిక్ న్యూస్)**
సి. రాఘవాచారి మీడియా అకాడమి, ఆంధ్రప్రదేశ్, ఛైర్మన్ గా తనను నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఆలపాటి సురేశ్ కుమార్ సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. స్థానిక రెవిన్యూ కాలనీలో సి. రాఘవాచారి మీడియా అకాడమి కార్యాలయం లో గురువారం (05.06.2025) పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పాత్రికేయ వృత్తిలో ప్రమాణాలు మెరుగు పరచేందుకు తాను అత్యంత ప్రాధాన్యత యివ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. మీడియా విస్తృతి, సంక్లిష్టత కారణంగా యీ నిర్ణయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా అకాడమి ప్రాథమిక విధుల్లో ఇది ఒకటని ఆయన యీ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా, "సోషల్ మీడియా" ను దృష్టిలో వుంచుకుని అవసరమైన సందర్భాల్లో నియంత్రణ చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. సరియైన సమాచారాన్ని పొందడం లో యిది ఒక భాగమే కనుక మీడియా అకాడమి పరిధిలో లేకపోయినా, యీ విషయం పై దృష్టి సారించాల్సివుంటుందన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీ శ్రీనివాస రెడ్డి







మాట్లాడుతూ పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయాలని ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ సురేశ్ కుమార్ కు సూచించారు. సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ కు APUWJ, APWJF నేతలు ఇతర జర్నలిస్టు సంఘాల నాయకులు IJU జాతీయ కార్యదర్శి శ్రీ డి. సోమ సుందర్, హిందూ రెసిడెంట్ ఎడిటర్ శ్రీ రెడ్డప్ప, సమాచార శాఖ మంత్రి వర్యుల అదనపు పి.ఎస్. డా. అనిత, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్. స్వర్ణ లత, జాయింట్ డైరెక్టర్ శ్రీ పి. కిరణ్ కుమార్, విశ్రాంత అడిషనల్ డైరెక్టర్ శ్రీ దాసరి శ్రీనివాస్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. మీడియా అకాడమి సెక్రెటరీ శ్రీ మణిరాం నూతన ఛైర్మన్ కు స్వాగతం పలికారు. శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్, సి. రాఘవాచారి మీడియా అకాడమి ఛైర్మన్ నాలుగు దశాబ్దాలుగా పాత్రికేయ రంగం లో ఉన్నతమైన సేవలందించారన్నారు . ఈ సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ ఛైర్మన్ శ్రీ సురేష్ కుమార్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పాత్రికేయులు వారిని అభినందించి సత్కరించారు.

# యువతకు నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తాం

**ఆత్మవిశ్వాసంతో యువత ముందుకు సాగేలా ఉద్యోగావకాశాల కల్పన -బూరుగుపల్లి శేషారావు, ఛైర్మన్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ**







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో అర్హులైన ప్రతి యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో వారు ముందుకు సాగేలా చేయడమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి యస్ యస్ డి సి) లక్ష్యమని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు తెలిపారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏ పి యస్ యస్ డి సి) చైర్మన్ గా బూరుగుపల్లి శేషారావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్ శేషారావు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్ కు అనుగుణంగా, ప్రభుత్వ, పరిశ్రమ మరియు విద్యా రంగాలు సమన్వయంతో పనిచేస్తాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, మహిళల కోసం ప్రత్యేక నైపుణ్య కార్యక్రమాలు, గ్రామీణ యువత కోసం డిజిటల్ ఇంటర్న్ షిప్ మొదలైన కార్యక్రమాలను అమలు చేయనున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజాహిత పాలన విధానం, ఈ సంస్థ పనితీరుకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. వారి మార్గనిర్దేశత్వంలో పనిచేస్తూ, యువతకు శిక్షణను అందించుట ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సమానత్వాన్ని కల్పించే లక్ష్యంతో మహిళలు, గ్రామీణ యువత మరియు టెక్నాలజీకి దూరంగా ఉన్నవారందరికి ఇంటింటికీ నైపుణ్యం తీసుకెళ్లేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ శేషారావును వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎండీ మరియు సీఈవో శ్రీ జీ. గణేష్ కుమార్, కార్యనిర్వాహక సంచాలకులు (ఇ డి), సలహాదారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, పరిశ్రమల భాగస్వాములు మరియు విద్యా రంగానికి చెందిన ప్రముఖులు అభినందించారు.

## గ్రంధాలయం వేసవి విజ్ఞాన శిబిరం లో విద్యార్థులకు యోగ క్లాసులు నిర్వహించిన యోగ గురూజీ గాడిపర్తి సీతారాం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర మాసం సందర్భంగా సన్నాహక యోగ శిక్షణ కార్యక్రమాల లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి శ యన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, నందిగామ డివిజనల్ అధికారి బాలకృష్ణ , తహశీల్దార్ సురేష్ బాబు వారి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, కమీషనర్ రమణబాబు వారి సహకారం తో అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 అందరూ యోగ చేసేందుకు వీలుగా సన్నాహక యోగ కార్యక్రమాలలో భాగంగా నందిగామ




గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి ఆధ్వర్యం లో వేసవి విజ్ఞాన శిబిరం లో ని విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహించిన యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు . ఈ సందర్భంగా యోగా గురుజి " గాడిపర్తి సీతారామారావు " మాట్లాడుతూ యోగ వలన విద్యార్థులకు మనసు ప్రశాంతంగా ఉంటుందని, చదువు పట్ల ఏకాగ్రత పెరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి యస్.కె. మస్తాన్ వలి, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక చెట్టు తల్లి పేరుతో ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం..




**చాగలమర్రి..జున్ 05(రిపబ్లిక్ న్యూస్)**
చాగలమర్రి మండలం మండల కేంద్రమైన చాగలమర్రి స్థానిక టోల్ ప్లాజా వద్ద ఒక చెట్టు తల్లి పేరుతో ప్రపంచ పర్యావరణ దినోత్సవము సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రముఖులు కూడా పాల్గొన్నారు ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రాజెక్టు హెడ్, మదన్ మోహన్, %H. O% జనరల్ మేనేజర్ సతీష్, ఎన్ హెచ్ ఐ ప్రతినిధి నిహారిక, టీం లీడర్ ఎల్ ఎన్ మలియా




సుధాకర్ ఆర్ వో యం నరేశ్వర్ రెడ్డి,సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలీ, సీనియర్ మేనేజర్ అరుణ్ రాజ్, సీనియర్ మేనేజర్ గౌరీ నాయుడు ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది రూట్ ఆపరేషన్ టీం, అలాగే స్థానిక జడ్పి హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరి తల్లిని గుర్తు చేసుకుంటూ వారి పేరుతో ఒక చెట్టు నాటే సత్కార్యం కార్యక్రమము ప్రధానంగా నిలిచిందని ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై జ్ఞానవంతమైన సందేశాలు ఇవ్వడమే కాకుండా పంచాయతీ పరిధిలో చెట్లు నాటి వాటి సంరక్షణపై ప్రమాణం చేసుకున్నారు

## అనుమతులు లేకుండా సీబీఎస్ఈ నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి

**కార్పొరేట్ విద్యాసంస్థలపై వేసిన త్రీ మాన్ కమిటీ ఎటు పోయింది ?**

**కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి తల్లిదండ్రులను రక్షించాలి**

**విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు ధర్నా**




**అనంతపురం , ఎడ్యుకేషన్ జూన్ 5 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఏఐఎస్బి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో డిఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు సిబిఎస్సిఈ అనుమతి లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు, పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్ లైన్ ద్వారా జొమాటో స్విగ్గి ల రూపంలో ఇంటికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాల పుస్తకాలను పంపుతున్నారన్నారు.అనుమతులు లేకుండా రెండు మూడు బ్రాంచ్లకు అనుమతులు తెచ్చుకొని విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, జిల్లాలో విచ్చలవిడిగా సీబీఎస్సీ ఇంటర్నేషనల్ పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్నారు . కేవలంవాళ్ళు ఇస్తున్నటువంటి మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని పేర్కొన్నారు, జిల్లా డీఈఓ నెల క్రితం కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిపైన త్రీ మాన్ కమిటీ నియమించి వాటిని అరికడతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ త్రీ మాన్ కమిటీ ఎటువైపు పోయిందని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఒలంపియాడ్ టెక్నో రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసే లక్షల రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీనీ అరికట్టకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామనీ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు కోశాధికారి ఆంజనేయులు ఆఫీస్ బేరర్స్ నరసింహ వంశీ చందు మంజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ శివ గిరి శివ ఏఐఎస్బి విజయ్ ఇందు మనోజ్ వరుణ్ ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు నాని సమీర్ బాబ్జాన్ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రామకృష్ణ పీజీ కళాశాల నందు సైబర్ క్రైమ్ పై అవగాహన

**నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్**





**నంద్యాల క్రైం, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని రామకృష్ణ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎన్.సి.సి క్యాంప్ నందు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో నంద్యాల, ఎమ్మిగనూరు, కర్నూలు, ఆదోని మొదలగు ప్రాంతాల నుండి ఎన్.సి.సి క్యాంప్ కొరకు సుమారు 400 మంది విద్యార్థులు వచ్చిన సందర్భంగా వారికి సైబర్ క్రైమ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీ రంగంలో అభివృద్ధి చెందుతుంది. దీనిని ఆసరా చేసుకుని సైబర్ క్రైమ్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేయడం జరుగుతుందని కాబట్టి విద్యార్థులైన మీరు వీటిపై పరిజ్ఞానం పెంచుకొని మీరు అప్రమత్తంగా ఉండడంతో పాటు మీ తల్లిదండ్రులకు మీ బంధువులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మీ యొక్క వ్యక్తిగత వివరాలు ఎవరితోనూ పంచుకోరాదు. ఉదాహరణకు ఆధార్, పాన్ కార్డు, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, సివివి నంబర్ వివరాలు మొదలగునవి ఎవరితోనూ పంచుకోరాదు. మీకు తెలియని నంబర్ల నుండి వచ్చే లింకులను, ఏపికె ఫైల్ లను ఎట్టి పరిస్థితులలో ఓపెన్ చేయరాదు. మీ పైన కేసులు ఉన్నాయని ఎవరైనా డబ్బులు అడిగితే అలాంటి వారిని నమ్మవద్దు. వారికి ఎలాంటి డబ్బులు పంపించవద్దు. తక్షణమే మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసుల సహాయం పొందండి. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ కు స్పందించకండి. సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆఫర్లు ,భారీ డిస్కౌంట్ లకు సంబంధించిన ఈమెయిల్ అప్రమత్తంగా ఉండండి. ఆన్లైన్ ద్వారా పరిచయం అయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దు. వారితో మీ వ్యక్తిగత ఫోటోలు వీడియోలు పంచుకోరాదు. మీ యొక్క బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అయిందని లేదా కేవైసీ అప్డేట్ చేసుకోవాలని బ్యాంక్ నుండి ఫోన్ చేస్తున్నామని చెబితే నమ్మకండి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ధ్రువీకరణ పొందని మోసపూరిత లోన్ యాప్ ల ద్వారా ఎట్టి పరిస్థితుల్లో లోన్ తీసుకురాదు. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ లో ఉద్యోగ అవకాశాలు అంటూ వచ్చే మోసపూరిత ప్రకటనపై అప్రమత్తంగా ఉండండి. సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్స్ రిక్వెస్ట్ పైన అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందండి.

## యోగ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమానికి

# ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం నియోజకవర్గ, (రిపబ్లిక్ న్యూస్) జూన్** 5 దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోది గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు యోగ ఆంధ్ర ఆరోగ్య ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కుప్పం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ కమిషనర్ కడ ఆఫీసర్ మరియు మున్సిపాలిటీ వార్డ్ మెంబర్స్ మరియు సర్పంచ్ లు మరియు టిడిపి నాయకులు అందరూ పాల్గొనడానికి జరిగినది





# భూమి మండే అగ్నిగోళం కారాదు

**- పర్యావరణ సమతుల్యత కు పాటు పడదాం - సుమంత్ ఎన్విరాన్మెంట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం**






**పెద్ద వడుగూరు జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్) :**
మనం స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న తప్పిదాలితో జీవకోటి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది. భూమి మండే అగ్నిగోళంగా మారుతోంది.. ఈ క్రమంలో పర్యావరణ సమతుల్యతకు కలసి కట్టుగా పాటు పడదాం అని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పెద్దవడుగూరు గ్రామంలో సుమంత్ ఎన్విరాన్మెంటల్ రూరల్ గ్రామీణ అగ్రికల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ శ్రీదేవి, ఎంపీ డీ ఓ. బారన్ సాహెబ్, ఎస్ ఐ. ఆంజనేయులు, వెలుగు ఏ పి ఎం. ఖలీల్, ఉపాధి హామీ ఏ పి. డి. పుల్లారెడ్డి, ఐ సి డి ఎస్. సూపర్వైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిశ్రమల ద్వారా, విపరీతంగా పెరిగిన వాహనాల సంఖ్య తదితర కారణాలతో పర్యావరణం పూర్తిగా కలుషితం అయిందన్నారు. సూర్యకిరణాల వేడి తీవ్రతను అడ్డుకునే ఓజోన్ పొరకు చిల్లులు పడితే భూగోళం పై జీవిస్తున్న అన్ని ప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది అని ఆందోళన వ్యక్తం చేశారు.. గత దశాబ్ద కాలంగా ప్రతి ఏటా ఉష్ణోగ్రత పెరుగుతోందని వేసవిలో ఈ ఉష్ణోగ్రత 51 డిగ్రీలకు చేరుకోవడం ఆందోళన కలిగించే అంశం అని అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ తరాలు హాయిగా జీవించేందుకు మనం ఇప్పటి నుండి కృషి చేయాలని కోరారు. ఇందులో భాగంగా భారీగా మొక్కలు పెంపకం చేపట్టాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి అంకితమైన సుమంత్ ఎన్విరాన్మెంట్ గ్రామీణఅగ్రికల్చరల్ సొసైటీ వారిని అభినందిస్తున్నామని అన్నారు. మొక్కల పెంపకం తో పర్యావరణ పరిరక్షణ, జీవావరణ పరి రక్షణ సాధ్యం అవుతుందన్నారు. బాధ్యత గల ప్రతి పౌరుడు తమ ఇళ్ల వద్ద, బీడు నెలల్లో పొలాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎక్కలూరురామాంజనేయులు, ఇంకా పలు స్వచ్ఛంద సేవాసంస్థ ల ప్రతినిధులు రమణ సూర్యనారాయణ, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు.

## స్థానిక వైఎస్సార్ నగర్ లోని పాస్టర్ డాని ఆధ్వర్యంలో సువార్త సభలకు

# ముఖ్య అతిథిగా జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు

నంద్యాల..జూన్ 05(రిపబ్లిక్ న్యూస్..)
పట్టణంలోని స్థానిక వైఎస్సార్ నగర్లో ఏర్పాటు చేసిన రెండు రోజుల సువార్తా ప్రసంగాలలో భాగంగా పాస్టర్ డాని నంద్యాల జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు ను ఆహ్వానం మేరకు సువార్త ప్రసంగాలకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా గౌరవ పాస్టర్లు విచ్చేసిన అతిథి జనసేనా నాయకులు రాచమడుగు చందు ను గౌరవంగా శాలువాలతో సన్మానించి పూలమాలలతో ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ పాస్టర్ డాని ఆధ్వర్యంలో ఇలాంటి గొప్ప భగవంతునికి సంబందించిన శాంతి సందేశాలతో పాటు ప్రజా జీవితంలో యేసు ప్రభువు యొక్క ముఖ్య సందేశాలను పాటిస్తు వాటిని ఆచరణలో పాటిస్తే ప్రజలకు వారి జీవితం సంతోషాలతో సుఖమయంగా ముందుకు సాగుతుందని ఎప్పుడైనా తమవంతు సహాయ సహకారాలు అందించేందు తాను తన సోదరుడు రాచమడుగు సుందర్ సిద్ధంగా ఉంటామని జనసేనా పార్టీ ఎల్లప్పుడు అన్నివిధాలా అండగా ఉంటుందని జనసేనా





నాయకులు రాచమడుగు చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దాని మాట్లాడుతు పిలవగానే ఇక్కడికి విచ్చేసిన జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు కు అందరి తరపున కృతజ్ఞతలుతెలిపారు. అదేవిధంగా ఇక్కడి సమస్యలను తెలుకొని తమకు తమవంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు చెప్పడం చాలా సంతోషకరమని చిన్నవయస్సులోనే ప్రజాసేవలో ముందుకు సాగుతున్న రాచమడుగు చందు,సుందర్ లకు ఆ యేసు ప్రభువు వారి ఆశిస్సులతో వారు ఇంకా ఎంతో



మందికి సహాయ సహకారాలు అందించాలి ప్రభువు ఆశిస్సులు వారిపై ఎల్లప్పుడు కలగాలని ప్రార్థన నిర్వహించారు.

## గిరిజన సంక్షేమ హాస్టళ్లకు పంపిణీ చేసే

# నిత్యావసర వస్తువుల టెండర్లలో గోల్ మాల్

**అడ్డగోలు నిబంధనలతో వైసిపి కాంట్రాక్టర్కు కట్టబెట్టారని ఆరోపణలు**

**శ్రీశైలం జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్) :**
శ్రీశైలం నియోజకవర్గం లోని సున్నిపెంట లో గల సమీకృత గిరిజనాభివృద్ధి కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు, ప్రకాశం జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడానికి గురువారం టెండర్లు నిర్వహించారు. లికానీ గత రెండు సంవత్సరాలుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న దాచేపల్లి కి చెందిన వైసీపీ నాయకునికి ఈ కాంటాక్ట్ ను బంగారు పళ్లెం లో పెట్టి అందించడానికి సమీకృత గిరిజనాభివృద్ధి కార్యాలయం అధికారులు అడ్డగోలు నిబంధనలతో గోల్మాల్ చేస్తున్నట్లు టెండర్లకు వచ్చిన కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు ఎప్పుడు లేని విధంగా కేవలం తయారీ రంగానికి మాత్రమే ఉండే హగ్ మార్క్ నిబంధనను సప్లై దారులకు పెట్టడం, అనుభవం ఉండాలని కొత్త కొత్త నిబంధనలను తీసుకొని వచ్చి టెండర్లకు వచ్చిన కాంట్రాక్టర్లకు టెక్నికల్ పాయింట్లు




చూపించి టోపీ పెట్టి వెనక్కి పంపేందుకు రంగం సిద్ధం చేస్తున్నదంతో మోసపోయిన కాంట్రాక్టర్లు అందరూ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. లి వైసీపీకి చెందిన ఈ పాత కాంట్రాక్టర్ ముందస్తుగానే అధికారులు అన్ని అడ్డగోలు నిబంధనలపై సూచనలు ఇచ్చి ఈ పాత కాంట్రాక్టర్ కు కొత్త కాంట్రాక్టును అందించడం కొరకు ఈ స్థాయిలో



కొత్త నిబంధనలను చేర్చి అధికారులు పైరవీలు చేస్తున్నారంటే ఏ స్థాయిలో ముడుపులు ముట్టి ఉంటాయి అని కాంట్రాక్టర్లు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. టెండర్లు రద్దుఅధికారులపై ఆరోపణలు రావడంతో ఈ టెండర్లను పి ఓ కృష్ణమోహన్ రద్దు చేసినట్లు సమాచారం పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

# కాలుష్య రహిత సమాజాన్ని తయారు చేద్దాం

**ఘనంగా పర్యావరణ దినోత్సవం -గ్రామ గ్రామాన అటహాసంగా మొక్కలు నాటే కార్యక్రమం**

**బండి ఆత్మకూరు, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రకృతిని ప్రేమిద్దాం..
పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేద్దాం.. ప్లాసిక్ వినియోగాన్ని అడ్డుకుందాం...మొక్కలు నాటి ప్రకృతి విపత్తులు రాకుండా మనల్ని మనం కాపాడుకొందామని అధికారులు పిలుపునిచ్చారు. గురువారం బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అధికార యంత్రాంగం గ్రామ గ్రామాన వందలాది మొక్కలు నాటే కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. ఈ క్రమంలో ఎంపీడీవో దస్తగిరి,ఈవోపిఆర్డి రామ కృష్ణవేణి, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపివో వసుధ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రఫీ మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి




మొక్కలు నాటిన ఎంపీడీవో దస్తగిరి

ముప్పు ఏర్పడి, ప్రకృతిలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, రుతువులలో మార్పు లాంటి అనర్థాలకు మూలం పర్యావరణ పరిరక్షణలో మనిషి చేసిన నిర్లక్ష్యం అని వారు వివరించారు. ఎక్కడపడితే తవ్వకాలు జరపడం,భారీగా పెరిగిన వాహనాల సంఖ్య, పరిశ్రమల ఏర్పాటుతో జరుగుతున్న వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం ప్రాణులు మనుగడకు కష్టంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.. ఈ నేపథ్యంలో మనిషితోపాటు ప్రకృతిలో గల అనేక ప్రాణులను కాపాడేందుకు పర్యావరణ పరిరక్షణ జరగాలని కోరారు. ముఖ్యంగా మనిషి స్వార్థ ప్రయోజనాల కోసం అడవుల్ని ఇష్టారాజ్యంగా నరికివేయడంతో అనేక అనర్థాలు జరుగుతున్నాయని రేంజర్ నాసిర్ ఖా తెలిపారు. ఈ ముప్పు నుండి ప్రకృతిని కాపాడేందుకు అడవుల సంరక్షణ జరగాలనీ,అదే విధంగా మొక్కలు విరివిగా నాటి సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందలాది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత

# వాతావరణం అందించడమే లక్ష్యం

### ...... సుబ్రహ్మణ్యం



**పాణ్యం, ప్రతినిధి, మే 05,ప్రజా రిపబ్లిక్ న్యూస్**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆర్ జి యమ్ విద్య సంస్థ అధినేత శాంతి రాముడు ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతమొక్కలు నాటడం వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలను పెంచే కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిపోతుందని, తద్వారా భూమి చల్లబడుతుందనే అభిప్రాయం ఉంది. జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, ఆహారాన్ని మొక్కలు అందిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతుందన్నారుకార్యక్రమంలో, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# గోవుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా నిఘా

**బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పీస్ కమిటీలతో సమావేశాల ఏర్పాటు**






**నంద్యాల క్రైం, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా నాలుగు సబ్ డివిజన్లలోని పోలీసు అధికారులకు గోవుల అక్రమ రవాణా జరగకుండా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలలో సంబంధిత ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది సహాయంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసుకుని నిరంతరం క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి. ఈద్గాల వద్ద పోలీస్ అధికారులు గోవధ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను నిరంతరం పర్యవేక్షిస్తుండాలి. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో పీస్ కమిటీలు ఏర్పాటు చేసి బక్రీద్ పండుగ త్యాగానికి గుర్తుగా ప్రశాంత వాతావరణంలో పండుగను ఆచరించాలని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదని ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని కమిటీ సభ్యులకు పోలీసు అధికారులు వివరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత

# వాతావరణం అందించడమే లక్ష్యం

### -ఎస్పీఅడ్మిన్





**నంద్యాల క్రైం, జూన్ 5, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల పోలీస్ కార్యాలయ ఆవరణలో అడిషనల్ ఎస్పి అడ్మిన్ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో అడిషనల్ ఎస్పీ పాటు రిజర్వు ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఇతర అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. మొక్కలు నాటడం వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలను పెంచే కార్బన్ డై ఆక్సైడ్ తగ్గిపోతుందని, తద్వారా భూమి చల్లబడుతుందనే అభిప్రాయం ఉంది. జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, ఆహారాన్ని మొక్కలు అందిస్తున్నాయి. భవిష్యత్తు తరాలకు కాలుష్య రహిత వాతావరణం అందించాలని, రాష్ట్రంలో వాయు కాలుష్యాన్ని తగ్గించాలని లక్ష్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులందరూ భాగస్వాములు కావాలని పర్యావరణ పరిరక్షణ కోసం నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసులలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలిపారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మెగా డీఎస్సీకి పకడ్బందీ ఏర్పాట్లు

- వివిధ మార్గాల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు
- పటిష్ట బందోబస్తు ప్రణాళిక అమలుకు చర్యలు
- సమన్వయ శాఖల అధికారులు సమష్టి కృషితో పనిచేయండి
- ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ - కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సీబీటీ)ను ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనుందని.. జిల్లాలో డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ గురువారం పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్టీఆర్ జిల్లాకు తెలంగాణలో ఒక కేంద్రంతో పాటు మొత్తం 11 కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. సెషన్ - 1కు 16,964 మంది, సెషన్ - 2కు 15,287 మంది అభ్యర్థులను కేటాయించినట్లు వివరించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను 10 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో ప్రత్యేకంగా బస్సులు నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు సూచించారు. హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా కేంద్రాల వద్ద సరిదిద్ది పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తికి, సహాయానికి కంట్రోల్ రూమ్ నంబర్ల (79814 56441, 94405 06411)లో సంప్రదించవచ్చన్నారు.సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పరీక్ష కేంద్రాలు:** అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల (అనంతగిరి, కోదాడ మండలం, నల్గొండ జిల్లా), శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (తిరువూరు), లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం)తో పాటు విజయవాడలో అయాన్ డిజిటల్ జోన్ - కండ్రిక, పీఎస్‌సీఎంఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్‌వీటీ ఇన్ఫోటెక్-గవర్నర్‌పేట, లైఫ్ బ్రిడ్జ్ ఇన్ఫో టెక్నాలజీస్- గొల్లపూడి, ఎస్‌ఆర్‌కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్నారై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీలక్ష్మి కంప్యూటర్స్-గొల్లపూడి, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ - కానూరు.

# టీ.బి ముక్తభారత్ అభియాన్ ను విజయవంతం చేద్దాం..!



ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)
ముప్పాళ్ళ గ్రామం లో టి.బి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పి.హెచ్.సి చింతలపాడు డాక్టర్ దివిజ మెడం ఎం.ఓ.టీ.సి డాక్టర్ వాసంతి మేడం పేర్కొన్నారు లిటీ.బి ముక్తభారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ గ్రామాల్లో .టీ.బి కేసులను వేగంగా గుర్తించటం మరణాలను తగ్గించటం కొత్త కేసులను గుర్తించడం వంటి అంశాలకే ప్రాధాన్య లక్ష్యం అని తెలిపారుఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగ త్రాగు వారిని మద్యం సేవించు వారిని గతంలో టీ.బి వ్యాధి వచ్చిన తగ్గిన వారిని హెచ్ఐవి పాజిటివ్ వచ్చిన వారిని గుర్తించి చికిత్స ప్రారంభించడం జరుగుతుందన్నారు.చికిత్స సమయంలో రోగి పౌష్టిక ఆహారం తీసుకునేందుకు వారి ఖాతాలో 6000/- జమ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్టీ.బి పర్యవేక్షణకులు సైదాబీప్రియాంక ఎస్ టీ.ఎల్.ఎస్ రాజశేఖర్ టీ.బి.హెచ్.వి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ వైఫల్యం వల్ల వైద్యులకు షాక్

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు సాయి నగర్ లో విద్యుత్ శాఖ ఆర్.డి.యస్.యస్ స్కీం పనులలో భాగంలో విద్యుత్ శాఖ అధికారులు,కాంట్రాక్టర్ వైఫల్యం వల్ల జార?ండ్ రాష్ట్రానికి చెందిన రోజు వారీ కాంట్రాక్ట్ కార్మికుడు బీర్ సింగ్ 11కేవి కరెంట్ షాక్ తో ప్రమాదానికి గురై ట్రీట్మెంట్ కోసం జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ లోకి తరలించగా వైద్య నిపుణులు తీవ్ర ప్రమాదానికి గురవ్వడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ కి తరలించే ప్రయత్నాలు చేయడం జరుగుతుంది.

# నెట్టెం శ్రీరఘురాం కి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షులు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా పదవీ స్వీకారం చేసిన నెట్టెం శ్రీ రఘురాం ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆత్మీయ సభ నందు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆనంద్ సూర్యా మాట్లాడుతూ రఘురాం వారు మంత్రిగా మరియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా వారు విశేషమైన కృషిని అందజేశారని అంతే కాకుండా ఈ బ్యాంకు చైర్మన్ గా కూడా వన్నె తెస్తారని వారి నేతృత్వంలో బ్యాంకు బహుముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. రఘురాం మాట్లాడుతూ ఈరోజు ఉదయం 9:30 కు చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నానని తదనంతరం రివ్యూ చేశానని రానున్న కాలంలో బ్యాంకు ద్వారా అనేకమంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని మరియు బ్యాంకు పటిష్ట పరచడానికి లక్ష్యాలను ఏర్పరచుకున్నామని అందరి సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘటన కోర్ కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మహిళా కార్యదర్శి కల్పన, సోషల్ మీడియా చీఫ్ కోఆర్డినేటర్ కాశీనాథుని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంచల హైవే రోడ్డు దగ్గర ప్రమాదకరంగా మారిన క్రాసింగ్.





ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)కంచల గ్రామం రోడ్ నందు ప్రజలకు సైడ్ కూడా ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంధులకు గురి చేస్తున్న ఇసుక టిప్పర్లు, మట్టి టిప్పర్లు ఓవర్ లోడ్ తో దుసుకొస్తున్న టిప్పర్లు. హైవే పై వచ్చే వాహనాలకు కూడా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్న మట్టి టిప్పర్లు..

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో పిల్లలకు అవగాహన మరియు బహుమతుల సత్కారం.







**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి,జూన్ 5 ,(రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విజయవాడ వారి ఆధ్వర్యంలో పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు చిత్రలేఖన మరియు వ్యాసరచన పోటీలు " ప్రపంచ వ్యాప్తంగా కాలుష్యాన్ని నిర్మూలిద్దాం" అనే అంశం మీద విజయవాడ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది. పలు విద్యార్థులు చిత్ర లేఖన మరియు వ్యాసరచన పోటీలలో పాల్గొనడం జరిగింది. గౌ!! శ్రీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగింది. పాఠశాల స్థాయి విభాగం లో చిత్రలేఖన పోటీలో దేవి ప్రియా, రిషిక ప్రథమ, ద్వితీయబీ వ్యాసరచన పోటీలో అనుశాక్మత్, రేష్మ ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. కళాశాల స్థాయి విభాగం లో చిత్రలేఖన పోటీలో లావణ్య, కాళీ ప్రసన్న ప్రథమ, ద్వితీయబీ వ్యాసరచన పోటీలో అమృత శరన్, రెస్వాన ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ, మన పర్యావరణాన్ని ప్లాస్టిక్ కాలుష్యం భారీ నుండి కాపాడుకోవడం కోసం ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా ప్లాస్టిక్ వాడకంను తగ్గించడం ద్వారా మన భావితరాలను కూడా మనం కాలుష్యం నుంచి కాపాడేవాళ్ళం అవుతామని పోలంరెడ్డి దినేష్ రెడ్డి వ్యాఖ్యానించారు. అనంతరం ముఖ్యమంత్రి పిలుపు మేరకు వనమహోత్సవంలో భాగంగా ఆఫీస్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్, దిలీప్ కుమార్, సుకీర్త్ అసిస్టెంట్ మేనేజర్స్ పాల్గొనడం జరిగింది.

# క్రికెట్ మత్తులో.. బందర్ రోడ్డుపై బెంబేలెత్తించిన యువత..

## యువకులు పై కేసు నమోదు చేసిన కృష్ణలంక పోలీసులు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 5 (రిపబ్లిక్ న్యూస్)**
బెంగళూరు క్రికెట్ టీం ఐపీఎల్ విజేతగా నిలిచిన నేపథ్యంతో బందర్ రోడ్డుపై విచ్చలవిడిగా వ్యవహరించి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించిన యువకుల పై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీఎల్ ట్రోఫీ విజేతగా బెంగళూరు టీం నిలిచింది. ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చిన యువత ద్విచక్ర వాహన వాహనాలపై తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించి బారికేడ్లు బందర్ రోడ్ లో ఉన్న మొక్కలను సైతం తొలగించి నాన హంగామా సృష్టించిన యువకులపై కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేశారు. రామలింగేశ్వర నగర్ కి చెందిన పవన్ సాయి, పడమట ప్రాంతానికి చెందిన నవీన్ పై కేసు నమోదు చేసారు. యువత అదుపుతప్పి వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కృష్ణలంక స్టేషన్ హౌస్ అధికారి నాగరాజు స్పష్టం చేశారు. ప్రజా జీవన విధానాలకు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఇప్పటికే బస్టాండు ఇతర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు భరోసా ఇచ్చే చర్యలు చేపడుతూ వస్తున్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెగా డీఎస్సీ 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లాలో 7 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 05 ( రిపబ్లిక్ న్యూస్ )**
నేడు నుంచి నిర్వహించే మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మెగా డీఎస్సీ - 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా డీఎస్సీ - 2025, టీచర్స్ రిక్రూట్మెంట్ టెస్ట్ ను జూన్ 6వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంద న్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఏడు కేంద్రాలలో మెగా డీఎస్సీ - 2025 నిర్వహించడం జరుగుతుండగా, అనంతపురం నగరంలో ఐదు కేంద్రాలు, గుత్తి, తాడిపత్రి పట్టణాల్లో ఒక్కో కేంద్రం చొప్పున పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ - 2025 నిర్వహణ కోసం డిఆర్ఓని ఇంచార్జ్ అధికారిగా నియమించడం జరిగిందని, జిల్లాలోని 7 పరీక్ష కేంద్రాలకు ఏడు మంది డిప్యూటీ కలెక్టర్లను ఇంచార్జ్ అధికారులుగా నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ కలెక్టర్లు ప్రతిరోజు పరీక్ష కేంద్రాలకు వెళ్లి తనిఖీలు చేయాలని, తాను కూడా యాదృచ్ఛికంగా పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తానన్నారు. జిల్లాలోని ఏడు పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

### పరీక్షా కేంద్రాల వివరాలు

- 1. శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రోటరీపురం, బుక్కరాయసముద్రం మండలం, అనంతపురం.
- 2. అనంతలక్ష్మి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఇటుకలపల్లి, ఎస్కేయూ, అనంతపురం.
- 3. శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హంపాపురం, ఎన్.హెచ్7, అనంత పివిసి పైప్స్ వద్ద, రాప్తాడు మండలం, అనంతపురం.
- 4. నేషనల్ కౌన్సిల్ ఫర్ ద చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా, ప్లాట్ నెంబర్ 50, 51, 8వ క్లాస్, చిన్మయ నగర్, ప్రసన్నాయన పల్లి, ఎల్ఆర్జి స్కూల్ వద్ద, అనంతపురం.
- 5. గేట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.హెచ్44, గుత్యానంతపురం విలేజ్, పెద్దవడుగూరు మండలం, అనంతపురం జిల్లా, గుత్తి.
- 6. శ్రీ సి.వి.రామన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, భారత్ పెట్రోల్ బంక్ వద్ద, అనంతపురం రోడ్డు, తాడిపత్రి.
- 7. పివివికె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రుద్రంపేట, సనప రోడ్, అనంతపురం.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, డిఎస్పీ వెంకటేశులు, డిఈఓ ప్రసాద్ బాబు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిఎంహెచ్ఓ కార్యాలయం ఏఓ గిరిజ మనోహర్ రావు, ఏపీఎస్ ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.